అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
గురువారం 23 మార్చి 2023

పండగలను శాంతియుతంగా చేసుకోవాలి

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రజలు ప్రతిపండును శాంతియుతంగా జరుపుకోవాలని శాంతి కమిటీ సమావేశంలో నిజామాబాద్ ఏసిపి ఎం కిరణ్ కుమార్ అన్నారు. రంజాన్, హనుమాన్ జయంతి సందర్భంగా ఇరుమత పెద్దలతో బుధవారమిక్కడ శాంతికమిటీ సమావేశం నిర్వహించి మాట్లాడారు. అన్ని కులాలు, మతాల పండుగ, పర్వదినాలను శాంతియుతంగా, ఆనందోత్సవాలతో నిర్వహించుకోవాలని అన్నారు. శాంతిభద్రతలు అదుపులోనే ఉంటేనే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. సోషల్ మీడియాలో మత ఘర్షణల ప్రేరేపిత వార్త ఏదైనా వస్తే నమ్మవద్దని తెలిపారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ ఇద్రెజ్ ఖాన్, ఎంఐఎం డిస్ట్రిక్ ప్రెసిడెంట్ షాకిల్ పజిల్, టిఆర్ఎస్ మైనార్టీ డిస్ట్రిక్ ప్రెసిడెంట్ నవీద్ అక్బుల్, టిఆర్ఎస్ కార్పొరేటర్ అబ్దుల్ కుద్దూస్, అక్బర్ ఖాన్, వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ విజయబాబు, సౌత్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జగడం నరేష్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటనారాయణ, ఎస్‌హెచ్‌ఓలు పాల్గొన్నారు.

రేపు చలో విద్యుత్ సౌధ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

చలో విద్యుత్ సౌధ, చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీఎస్పిజేఏసీ ప్రతినిధులు పిలుపునిచ్చారు. బుధవారం విద్యుత్ ఉద్యోగుల జేఏసీ నగరంలోని పవర్ హౌస్‌లో గోడప్రతులను ఆవిష్కరించారు. శుక్రవారం విద్యుత్ సౌధ హైదరాబాద్‌లో పీఆర్సి, ఈపీఎఫ్ నుండి జీపీఎఫ్‌పై విద్యుత్ ఉద్యోగుల మహాబహిరంగ సమావేశానికి హాజరు కావాల్సిందిగా నిజామాబాద్ జిల్లా జేఏసీ చైర్మన్ రఘునాథన్ కోరారు. పీఆర్సిని, ఈపీఎఫ్ టు జీపీఎఫ్‌ను ప్రకటించాలని, ఇప్పటికే హైదరాబాద్, వరంగల్ కేటీపీఎస్‌లలో సమావేశాలు నిర్వహించారన్నారు. ఈనెల 24న చలో విద్యుత్ సౌధ హైదరాబాద్‌లో ఇది చివరి సమావేశం అని, మేనేజ్మెంట్ ప్రకటించకుంటే ఆ తరువాత రాష్ట్ర జేఏసీ నిర్ణయించిన ప్రకారం కార్యక్రమాలను చేపడతామని వివరించారు. కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ ఆర్.బాలేష్ కుమార్, కో చైర్మన్ పి.గంగాధర్, కో కన్వీనర్ తోట రాజశేఖర్, ఏ.కాశీనాథ్, గంగారాం నాయక్, సురేష్ కుమార్ రమణ తదితరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న బహుజన కాలనీవాసులు

24 నుంచి జనచైతన్య యాత్ర

- రేపటి బహిరంగ సభను జయప్రదం చేయండి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-కంఠేశ్వర్

దేశంలో బిజెపి మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా మతసామరస్యాన్ని కాపాడుతూ లౌకికవాద పరిరక్షణ కోసం, పేద ప్రజల సంక్షేమం కోసం, సామాజిక న్యాయం కోసం చేపడుతున్న సీపీఐ(ఎం) జనచైతన్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్యాల గోవర్ధన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించనున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. నిజామాబాద్ నగరంలోని బహుజన కాలనీలో బుధవారం సామూహిక పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నెల 24న నిజామాబాద్ నగరంలోని ధర్నా చౌక్‌లో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ విజయ రాఘవన్ హాజరవుతున్నారని, ఈ యాత్రకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ నాయకత్వం వహిస్తున్నారని తెలిపారు. కావున ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర కమిటీ సభ్యులు మునీర్ హైమద్, బహుజన కాలనీ శాఖ సభ్యులు మారుతి, షేక్ ఇబ్రహీం, ఉష, రజియా బేగం, సాయిలు, పర్వీన్, మమత తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్, లెక్చరర్ వాగ్వివాదం.. దాడి?

- ఎస్సార్ కాలేజీ వద్ద ఘటన.. కేసు నమోదు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న మహిళ కానిస్టేబుల్‌పై ఓ మహిళ లెక్చరర్ దాడి చేసింది. మూడవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రైల్వే కమాన్ ఎస్ఆర్ కాలేజీ వద్ద చోటుచేసుకుంది. మహిళా కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తుంది. ధర్మపురి హిల్స్‌లోని మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాలలో కాంట్రాక్టు లెక్చరర్‌గా పనిచేస్తున్న ఆఫ్రిన్ దాడి చేసినట్లు ఎస్సై శ్రావణ్ కుమార్ తెలిపారు. ఎస్ఆర్ కాలేజీలో మంగళవారం ఇంటర్ పరీక్షలు జరిగాయి. పరీక్ష కేంద్రం గేటు వద్దకు లెక్చరర్ వారి పిల్లలను తీసుకెళ్లడానికి రావడంతో మహిళ కానిస్టేబుల్ అడ్డుకుంది. పరీక్ష కేంద్రం వద్దకు రావద్దని మహిళ కానిస్టేబుల్ లెక్చరర్ కు చెప్పడంతో ఇరువురి మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. ఆగ్రహానికి గురైన లెక్చరర్ ఆఫ్రిన్ కానిస్టేబుల్ చెంపపై కొట్టింది. దీంతో సదరు మహిళా కానిస్టేబుల్ ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న మూడవ టౌన్ ఎస్సై శ్రావణ్ కుమార్ విచారణ జరిపి, విధులకు ఆటంకం కలిగించి, దాడి చేసినందుకు ఆఫ్రిన్‌పై కేసు నమోదు చేశారు.

గాంధారి డిగ్రీ కాలేజీ..
ఎన్నికల హామీకే పరిమితం

- తర్వాత పత్తా పట్టని పాలకులు, నాయకులు
- ఉన్నత విద్యకు దూరమవుతున్న నిరుపేదలు

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు ఎన్నికల హామీగానే మిగిలిపోతోంది. ఎన్నికల ప్రచారానికి వచ్చిన నాయకులు కాలేజీ ఏర్పాటుపై హామీలు గుప్పించి తర్వాత పత్తా పట్టించుకోవడం లేదని విద్యార్థి సంఘాల నాయకులు మండిపడుతున్నారు. మండల కేంద్రంలో డిగ్రీ కాలేజీ లేకపోవడంతో ఇక్కడి నిరుపేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమవుతున్నారు. దీంతో పాటు పలువురు బాలికలు సైతం ఉన్నత విద్యకు దూరమయ్యే పరిస్థితులు తలెత్తాయి. కళాశాల ఏర్పాటుపై అధికార పార్టీ పాలకులు పట్టించుకోకున్నా.. విపక్షాలు సైతం పట్టడం లేదని విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు, నాయకులు స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు.

కామారెడ్డి జిల్లా గాంధారి.. మారుమూల వెనుకబడి మండలం. ప్రతేడాది ఇంటర్ పూర్తి చేసే విద్యార్థులు సుమారు 500 మంది ఉన్నత చదువు డిగ్రీ విద్య కోసం అటు కామారెడ్డి, బాన్సువాడ, నిజామాబాద్‌కు వెళ్లాల్సి వస్తుంది. గాంధారి మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని గత 20 సంవత్సరాలుగా వివిధ రాజకీయ పార్టీలు అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో సందర్భంగా ప్రచారంలో హామీలు ఇస్తూ ఎన్నికల అయిపోగానే హామీని తుంగలో తొక్కుతున్నారని విద్యార్థి సంఘాల నాయకులు విమర్శిస్తున్నారు. అధికార ప్రతిపక్ష పార్టీలు మళ్లీ ఎన్నికలు వచ్చేంతవరకు హామీని గుర్తు చేస్తున్న పాపాన అధికార పక్షం, ప్రతి పక్షాలు పోక పోవడం గమనార్హం.


డిగ్రీ కళాశాల కోసం నిరసన చేపట్టిన విద్యార్థులు, నాయకులు (ఫైల్)

ఇక్కడ డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేస్తూ గాంధారి మండలం వాసులతో పాటు ఇటు సదాశివనగర్, అటు లింగంపేట్ మండలాల విద్యార్థులకు అనువుగా ఉంటుంది.

కానీ ఇక్కడ ఏర్పాటు చేయకపో వడంతో సుమారు 500 మంది విద్యార్థులు ప్రతిరోజు డిగ్రీ విద్యను అభ్యసించడం కోసం కామారెడ్డి నిజామాబాద్ బాన్సువాడ తదితర ప్రాంతాలకు వెళ్లి వస్తున్నారు. ఆర్థికంగా సోమత లేని విద్యార్థులు గాంధారిలో ఉన్న ఇంటర్ వరకు చదివి మానేసి వివిధ పనులు చేసుకుంటున్నారు. ఇక ఆడపిల్లల పరిస్థితి చెప్పనవసమే లేదు. ఆడపిల్లలను తల్లిదండ్రులు డిగ్రీ విద్య కోసం కామారెడ్డి, నిజామాబాద్, బాన్సువాడ ప్రాంతాలకు పంపే పరిస్థితి లేకపోవడంతో ఆడపిల్లలు డిగ్రీ విద్యకు దూరమవుతున్నారు. కాస్త కూస్తో ఆర్థికంగా ఉన్నవారు కామారెడ్డి బాన్సువాడ నిజామాబాద్ ప్రాంతాల్లో రూములు అద్దెకి తీసుకొని, హాస్టల్లో ఉంటూ డిగ్రీ విద్య చదువుకుంటున్నారు. గాంధారి మండలంలోని వివిధ గ్రామాల విద్యార్థులు డిగ్రీ విద్యకు దూరమవుతున్నా పాలక పక్షాలు, ప్రతిపక్షాలు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. టిడిపి కాంగ్రెస్ ప్రభుత్వాలు మారినా, 9 ఏళ్లగా టిఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగుతున్న గాంధారి మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు కలగానే మిగిలిపోయింది.

డిగ్రీ కాలేజీ కోసం విద్యార్థులతో పాటు విద్యార్థి సంఘాలు సైతం పలుమార్లు ఆందోళనలు చేపట్టి ఎమ్మెల్యే మొదలుకొని మంత్రులు రాష్ట్ర స్థాయి నాయకులకు చివరికి అసెంబ్లీలో ప్రస్తావించినా గాంధారిలో డిగ్రీ కళాశాల కల మాత్రం నెరవేరడం లేదు. ఇప్పటికైనా జిల్లాలోని అసెంబ్లీ సభాపతి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యేలు గంప గోవర్ధన్, జాజాల సురేందర్, హనుమంత్ షిండే కల్పించుకుని మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేయాలని గాంధారి మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

ఇంటర్‌తోనే చదువు ముగిసింది

నేనవత్ మౌనిక.గ్రామపంచాయతీ దుర్గం, జెమిని తండా



దుర్గం గ్రామపంచాయతీ నుంచి గాంధారికి 10 కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఇక్కడి నుంచి గాంధారికి వెళ్ల చదువుకోవడమే గగనం అయింది. మా కుటుంబ ఆర్థిక స్తోమత అతంతే. కామారెడ్డికి వెళ్లి వస్తూ చదువుకోడానికి ఆర్థిక అడ్డంకులు వస్తాయని ఇంటర్ పూర్తికాగానే మా తల్లిదండ్రులు చదువు మాన్పించేశారు.

కేజీ టూ పీజీ హామీలకే పరిమితం

ఎస్. అజయ్‌కుమార్
ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి. కామారెడ్డి



విద్యార్థులకు కేజీ టు పీజీ ఉచిత విద్య అందజేస్తామని బీఆర్ఎస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది. కానీ అమల్లో మాత్రం నిర్లక్ష్యం వహిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తుంది. గాంధారి మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం ఎస్ఎఫ్ఐ ఎన్నో పోరాటాలు ఎన్నో ఉద్యమాలు చేసింది. కానీ ఇప్పటివరకు స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా విద్యార్థుల ఆవేదన తెలుసుకొని గాంధారి మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి.

పేదలు ఉన్నత విద్యకు దూరం

సుమన్. ఏబీవీపీ నాయకుడు



గాంధారిలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయండి. మండల కేంద్రం నుంచి విద్యార్థులు డిగ్రీ విద్య కోసం కామారెడ్డి బాన్సువాడ నిజామాబాద్ తదితర దూర ప్రాంతాలకు వెళ్ళ వలసి వస్తుంది. దీంతో చాలామంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారు. ముఖ్యంగా బాలికలు వేరే ప్రదేశానికి వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది.

చోరీ కేసులో ముగ్గురు దుండగుల అరెస్ట్

నవతెలంగాణ-నవీపేట్

మండల కేంద్రంలో దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు నిందితులను ఎస్సై రాజారెడ్డి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు బుధవారం తెలిపారు. మండల కేంద్రంలో సోమవారం పాలెం నరేష్ ను ద్విచక్ర వాహనంపై వచ్చి సెల్ఫోన్, నగదు అపహరించిన ఫిర్యాదు మేరకు సీసీటీవీ పరిశీలించి నిందితులైన షేక్ సలీం, ఇర్ఫాన్ ఖాన్, వాగరి అజయ్‌ను అరెస్టు చేసి సెల్‌ఫోన్, నగదు స్వాధీనం చేసుకొని కోర్టుకు హాజరు పరచగా నిందితులకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించినట్లు ఎస్సై రాజారెడ్డి తెలిపారు. 24 గంటల్లో నిందితులను పట్టుకోవడంతో ఏసిపి కిరణ్ కుమార్ ఎస్సై రాజారెడ్డి తో పాటు ఏఎస్ఐ మోహన్ రెడ్డి, కానిస్టేబుల్ శ్రీనివాస్, శ్రీనివాస్ రావు, రాజేష్, వసంత్ రావు అనిల్‌ను అభినందించారు.

ఎల్‌కే ఫారంలో ఫ్లెక్సీ లొల్లి

- సర్పంచ్ భర్త వీరంగం.. బండబూతులు తిడుతూ దౌర్జన్యం
- ఆడియో, వీడియో సోషల్ మీడియాలో వైరల్
- పోలీసులకు ఇరువురి ఫిర్యాదు

నవతెలంగాణ-నవీపేట్

శ్రీ శోభకృత నామ ఉగాది పర్వదినం సందర్భంగా రాంపూర్ గ్రామపంచాయతీ ఎల్కే ఫారం గ్రామ రామాలయం వద్ద పెట్టిన ఫ్లెక్సీ బుధవారం గొడవలకు దారితీసింది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం రామాలయం వద్ద ఓ ట్రేడింగ్ దుకాణం యజమాని ఉగాది, శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్సీ పెట్టారు. కాగా ఫ్లెక్సీ ఎందుకు ఎవరిని అడిగి పెట్టారని సర్పంచ్ భర్త దొంత ప్రవీణ్ కుమార్ స్థానిక వ్యాపారి అయినా గౌతమ్‌ను బూతు మాటలతో తిట్టడమే కాక వీడియో తీస్తున్నాడని కాలితో తన్ని ఫోను విసిరి పడేసి తన తల్లిదండ్రులపై సైతం దౌర్జన్యానికి దిగాడని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇదే విషయమై దొంత ప్రవీణ్ సైతం తనను కులం పేరుతో దూషించారని ఫిర్యాదు చేయగా విచారణ నిమిత్తం ఎస్సై రాజారెడ్డి ఘటనా స్థలానికి వెళ్లారు. గతంలోనూ దొంత ప్రవీణ్ పలువురిపై బెదిరింపు చర్యలకు పాల్పడినట్లు ఆరోపణలు



ఉన్నాయి. కాగా ఈ ఘటనకు సంబంధించి వీడియో, ఆడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. కాగా బూతు మాటలు మాట్లాడుతున్న క్రమంలో బీఆర్ఎస్ నాయకుడు దొంత ప్రవీణ్.. ఓ వర్గం వారి మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడారని బీజేపీ నాయకులు సైతం ఆయనపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పిల్లి శ్రీకాంత్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బందెల ఆనంద్, రామకృష్ణ, పుట్ట శ్రీనివాస్ గౌడ్, రాజేందర్ గౌడ్, గణేష్, బాలగంగాధర్, భాను గౌడ్ పాల్గొన్నారు.

'బీడీ'పై బోలేడు ఆంక్షలు

- ఇప్పటికే 28 శాతం జీఎస్టీ
- కోట్పా సవరణలతో ఈ రంగానికి సమాధి
- కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి చూపని కేంద్రం
- తెలంగాణలో 16 జిల్లాలో బీడీ కార్మికులు
- ఉమ్మడి నిజామాబాద్‌లో 3 లక్షల మంది



నవతెలంగాణ-నిజామాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణలో లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్న బీడీ రంగంపై కేంద్రం కఠినమైన ఆంక్షలు విధిస్తోంది. ఇప్పటికే పుర్రె గుర్తులు, జీఎస్టీతో కుదేలవుతున్న రంగంపై కోట్పా(సిగరేట్ అండ్ అధర్ టొబాకో ప్రొడక్ట్ అక్ట్) సవరణ బిల్లు ప్రతిపాదించింది. ఒకవేళ ఈ బిల్లు చట్టరూపం దాల్చితే బహిరంగ మార్కెట్‌లో బీడీ విక్రయాలపై కూడా ఆంక్షలు అమలుకానున్నాయి. ఒకవేళ ఇదే జరిగితే ఈ రంగంపై ఆధారపడ్డ లక్షలాది మంది కార్మికులు రోడ్డునపడే పరిస్థితి నెలకొంది. ఒకప్పుడు బీడీలు చుట్టిన కార్మికులకు నెలకు 24 రోజుల పాటు ఉపాధి లభించేది. ప్రస్తుతం నెలలో 10-12 రోజులు మాత్రమే ఉపాధి లభిస్తోంది. కోట్పా చట్ట సవరణ బిల్లు ఆమోదం పొందితే ఈ మాత్రమూ ఉపాధి లభించే పరిస్థితి ఉండబోదు. అయితే బీడీ రంగంపై ఆంక్షలకు సిద్ధమవుతున్న కేంద్ర సర్కారు.. ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది మందికి ప్రత్యామ్నాయ ఉపాధి చూపడంలో ఆసక్తి కనబరచకపోవడం గమనార్హం.

వివరాలు మెయిన్‌లో..

ఊరంతా ఉగాది

- గ్రామాల్లో అలరించిన ఎడ్లబండ్ల ప్రదర్శనలు
- ఆలయాల్లో, గ్రామ చావడిలో పంచాంగ శ్రవణాలు


తాడ్వాయి మండలం కృష్ణాజివాడలో డప్పుల దరువులతో ఎడ్లబండ్ల ప్రదర్శన


కామారెడ్డిలో జెండా ఊపి ఎడ్లబండ్ల ప్రదర్శనను ప్రారంభిస్తున్న విప్ గంపగోవర్ధన్

నవతెలంగాణ-విలేకరులబృందం

ఉగాది ఉత్సవాలను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బుధవారం ఘనంగా నిర్వహించు కున్నారు. షడ్రుచుల పచ్చడితో పాటు పోలెలతో ప్రత్యేక వంటకాలు చేసుకుని ఇంటిల్లిపాది ఆనందోత్సవాల మధ్య ఉత్సవాలు నిర్వహించుకున్నారు. కాగా గ్రామాల్లో ఎడ్లబండ్ల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఊరంతా ఒక్క చోట చేరి ఆలయాల వద్ద ఎడ్లబండ్లతో ప్రదక్షణలు చేయిస్తూ వేడుకలు నిర్వహించారు. ఎడ్లబండ్లు లేని చోట ఆనవాయితీ పోవొద్దనే కారణంతో ట్రాక్టర్లను ఆలయం చుట్టూ తిప్పారు. ఇక ఆలయాల్లో, గ్రామ చావడిల వద్ద పంచాంగ శ్రవణం చేపట్టారు.

ఎడ్లబండ్ల ప్రదర్శనను ప్రారంభించిన విప్

కామారెడ్డి టౌన్ : కామారెడ్డి జిల్లా కేంద్రంలోని వీక్లీ మార్కెట్ సమీపంలో ఎడ్ల బండి ప్రదర్శనను ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉగాది పండుగ రోజు గ్రామాల్లో ఎడ్లబండ్ల ప్రదర్శన రోజు రోజుకు తగ్గిపోతున్న నేపథ్యంలో జిల్లా కేంద్రంలో సంప్రదాయపద్ధంగా ఎడ్ల బండి ప్రదర్శన కొనసాగిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ముజీబ్, మున్సిపల్ వైస్ చైర్మన్ హిందూ ప్రియ తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి : మండలంలోని కృష్ణాజివాడి గ్రామంతో పాటు ఆయా గ్రామాల్లో ఉగాది పండుగను ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పిండి వంటలతో ఉగాది పచ్చడి పలు రకాలైన పిండివంటలను తయారు చేసి తీర్థప్రసాదాలు ఆరగించారు. అనంతరం ఆలయాల చుట్టూ ఎడ్లబండ్ల ప్రదర్శనను నిర్వహించారు. డప్పు సన్నాయి మోతల మధ్య వేడుకగా ఉత్సవాలు నిర్వహించారు.

ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ని ముత్యాల పోచమ్మ మందిరంలో బుధవారం ఘనంగా ఉగాది సంబరాలు చేపట్టారు. పచ్చడి పంపిణీ చేశారు. సాయంత్రం ఆలయంలో ఎడ్లబండ్ల ప్రదక్షణలు చేపట్టారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు మహిళలు చిన్నారులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి మండలంలోని బిక్కనూరు గ్రామంలో ఉగాది సంబరాలను ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ మహాసభ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు బట్టు విట్టల్ ముదిరాజ్ ముదిరాజ్ జెండాను ఆవిష్కరించారు అంతకుముందు ఎల్లారెడ్డి నుండి బిక్కనూరు గ్రామం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు జెండా ఎగరవేసిన తర్వాత బట్టు విట్టల్ మాట్లాడుతూ హక్కుల సాధన కోసం ముదిరాజులు సంఘటితంగా పోరాటం చేయాలన్నారు.

ఎడపల్లి : ఎడపల్లి మండలం వ్యాప్తంగా ఉగాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోని తానకలాన్, జానకంపేట పోచారం గ్రామాలలో యువకులు పెద్దలు జడ కొప్పు వేసి ఆటపాటలతో సంబరాలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం జడ కొప్పు ఆటను ప్రదర్శిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. మిగతా గ్రామాలలో ఉగాది పచ్చడి వితరణ కార్యక్రమాలను నిర్వహించారు.


తాడ్వాయి మండలం కృష్ణాజివాడిలో ఎడ్లబండ్ల ప్రదర్శన..


చిన్నారుల ప్రత్యేక బండి..


ఎల్లారెడ్డిలో ఆటోలు, ట్రాక్టర్లతో ఆలయం చుట్టూ ప్రదక్షణ

స్వచ్ఛంద సేవ.. గొప్ప విషయం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ


విఠల్‌కు సన్మానం

ఎటువంటి లాభాపేక్ష లేకుండా స్వచ్ఛందంగా సేవ చేయడం గొప్ప విషయమని జిల్లా సెషన్స్ జడ్జి కుంచాల సునీత అన్నారు. మన సంస్కృతి వేదిక ఇందూర్ ఆధ్వర్యంలో సంతాచార్య దత్త మఠంలో బుధవారం శోభాకృత్ నామ సంవత్సర ఉగాది సంబరాలు కార్యక్రమంలో భాగంగా తెలుగు సంవత్సర కాలమానిని ఆవిష్కర మహోత్సవంలో ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్, జిల్లా సెషన్స్ జడ్జి కుంచాల సునీత, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి పద్మావతి హాజరయ్యారు. కాలమానిని ఆవిష్కరించారు. ఇందులో భాగంగా నగరంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గోసేవా సమితి, అన్నదాన కార్యక్రమం నిర్వహించే స్వచ్ఛంద సంస్థలలో ఫుడ్ బ్యాంక్, ఇందూరు యువత, ప్రజాసేవ సైన్యం, వంటి స్వచ్ఛంద సంస్థల వ్యవస్థాపకులను సన్మానించారు. అందులో భాగంగానే ప్రజాసేవ సైన్యం వ్యవస్థాపకులు విట్టల్‌ని జిల్లా జడ్జి శాలువా కప్పి మెమోంటోను అందించి సన్మానించారు.

అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి రూ.25 వేల విరాళం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి ఆలయానికి గ్రామానికి చెందిన వెల్మల శ్రీనివాస్ రూ.25 వేల విరాళం అందజేశారు. ఈ మేరకు బుధవారం విరాళం మొత్తాన్ని అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు అయ్యప్ప కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు బద్దం రాజశేఖర్, చింత గణేష్, బద్దం రాజేష్, కౌడ నర్సయ్య, సంపంగి నాగరాజు, ధనరాజ్, ఏలేటి బాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు భగత్ సింగ్ వర్ధంతి సభ

నవతెలంగాణ-నవీపేట్

భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా జనవికాస్ సేవా సంస్థ జిల్లా అధ్యక్షులు తెడ్డు పోశెట్టి ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు అట్టలు, పెన్నుల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజారాం యాదవ్, సీనియర్ జర్నలిస్ట్ జమాల్ పూర్ గణేష్ హాజరుకానున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలోని సుమారు 500 మంది విద్యార్థులకు అట్టలు, పెన్నుల పంపిణీని ప్రతి సంవత్సరం లాగే నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. భగత్ సింగ్ విగ్రహం వద్ద మధ్యాహ్నం సభ ఉంటుందని అభ్యుదయ వాదులందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

వైభవంగా ఉగాది ఉత్సవాలు

- పచ్చడి ఆరగింపు.. పంచాంగ శ్రవణాలు
- ఆలయాల చుట్టూ ఎడ్లబండ్లు, ట్రాక్టర్‌ల ప్రదక్షిణలు

నవతెలంగాణ-విలేకరులు

శోభకృత్ నామ సంవత్సర ఉగాదిని జిల్లా ప్రజలు బుధవారం ఘనంగా నిర్వహించారు. షడ్రుచుల పచ్చడి చేసి ఆరగించారు. పోలెలు వంటి తీపి పదార్థాలు చేసుకున్నారు. అనంతరం ఆలయాల్లో ప్రత్యేక పూజలు, పంచాగం శ్రవణంలో పాల్గొన్నారు. కొన్ని గ్రామాల్లో ఆలయాల చుట్టూ ఎడ్లబండ్లను, ట్రాక్టర్లను తిప్పారు.

ఆర్మూర్:మండలంలోని గోవింద్‌పేట్ గ్రామంలో బుధవారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ బండమీది జమున గంగాధర్, ఎంపీటీసీ యాళ్ల రాజ్‌కుమార్, సింగిల్ విండో చైర్మన్ బంటు మైపాల్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు నోముల నవీన్, దాసరి చిన్న గంగారం, కొప్పుల చిన్న గంగారం, గొల్ల సాయన్న, ఎర్రం సురేష్, అంతిరెడ్డి భూపతి, గంగారెడ్డి ,మాదం మైపాల్, రాజేశ్వర్, కచ్చకాయల రాజు, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్ మండలంలోని జాన్కంపేట గ్రామంలో హనుమాన్ ఆలయం చుట్టూ ఎడ్లబండ్లు, ట్రాక్టర్ల ప్రదర్శన నిర్వహించారు. తెలుగు సంవత్సరాది ఉగాది శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సౌడ ప్రేమలత, ఉపసర్పంచ్ సౌడ రమేష్, ఎంపీటీసీ చందన్, వీడిసి సభ్యులు రమేష్, మహిపాల్, ప్రభాకర్, మల్లేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మోపాల్:మండలంలోని మంచిప్ప గ్రామంలో తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను పురస్కరించుకొని గ్రామ కమిటీ, సర్పంచ్ ఇందూర్ సిద్ధార్థ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణాన్ని వినిపించారు. పాడిపంటలు, వాతావరణ మార్పులు, ఈసంవత్సరంలో వచ్చే లాభనష్టాలు గురించి వివరించారు. కార్యక్రమంలో వీడీసీ ప్రెసిడెంట్ నవీన్ సాయి రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మండలంలోని తానకుర్తి గ్రామంలో హనుమాన్ దేవాలయంలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం ఏర్పాటుచేశారు. గ్రామంలోని ట్రాక్టర్లు, ఎడ్లబండ్లను దేవాలయం చుట్టూ ఊరేగించారు. కార్యక్రమంలో విలేజ్ కమిటీ అధ్యక్షుడు కూచంపల్లి రఘు, సర్పంచ్ లతా భూషణ్, బుజేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ అనంతరెడ్డి జితేందర్ రెడ్డి, మహేష్, ప్రశాంత్, సాయి కుమార్ గంగాధర్, రమేష్, నాగార్జున, చిరంజీవి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు



సిరికొండ: పంచాగశ్రవణం వింటున్న గ్రామస్తులు

సిరికొండ: సంబరాలు ఘనంగా చేసుకున్నారు.నూతన వస్త్రాలు అలంకరించుకొని షడ్రుచులతో ఏర్పాటు చేసుకున్న పచ్చడిని సేవించి, నూతన పంచాంగ శ్రవణం చేయడంతో తమ రాశులు, ఆదాయ వ్యయాలు పరిశీలించుకున్నారు. ఈ సంవత్సరం మొత్తం ఎలాంటి అవాంతరాలు రాకుండా చూడాలని వేడుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, యువకులు, మహిళలు, రైతులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి :జక్రాన్‌పల్లిలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వెంకటేశ్వర ఆలయంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. అనంతరం గ్రామంలోని శివాలయం చుట్టూ ట్రాక్టర్లను ఊరేగించారు. గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, సర్పంచ్ చంద్రకళ బాలకిషన్, ఎంపీటీసీలు గంగారెడ్డి, తలారి మరియు సతీష్, మండల కో ఆప్షన్ మెంబర్ బుల్లెట్ అక్బర్ ఖాన్, మాజీ ఎంపిటిసి నర్సారెడ్డి, సభ్యులు పైపుల రాజారెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మండలంలోని మనోహరాబాద్ గ్రామంలో జడ్పీటీసీ దంపతులు లక్ష్మీనరసింహస్వామి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పంచాంగ శ్రవణంలో పాల్గొన్నారు. సర్పంచ్ గంగాధర్, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ మల్ల గౌడ్, భోజన్న తదితరులు పాల్గొన్నారు

ఆర్మూర్:గిరిజ కుమారి ఇనామ్ దార్ స్మారక ట్రస్టు సహకారంతో ఉగాది పంచాంగం ఆవిష్కరణ సుబ్బారావు గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి జిల్లా అధ్యక్షులు విట్టల్ రావు, జిల్లా కార్యదర్శి నిర్మల నాగేష్ శర్మ, మాజీ అధ్యక్షులు పుష్పాకరరావు, నవనాథపురం సంఘ సభ్యులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ కులస్తులు ఉగాదిని ప్రత్యేక పండుగగా జరుపుకుంటారు. వారు చేసే పనిముట్లకు పూజలు నిర్వహించుకుంటారు. పెర్కిట్ కుక్కల గుట్ట యందు జాతర నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, వీడీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. పట్టణ పద్మశాలీ సంఘం 6వ తర్ప హౌజింగ్ బోర్డు కాలనీలో ఉగాది పండుగను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు మ్యాక మోహన్ దాస్ అందరు ఐక్యంగా ఉంది సంఘ అభివృద్ధికి తోడ్పాడాలని అన్నారు. సంఘం ఉపాధ్యక్షులు విష్ణు దాస్ ఉగాది గురించి వివరించారు. కార్యక్రమంలో వేముల ప్రకాష్, సురుకుట్ల బుమేశ్వర్, లింగం, విట్టల్, అందే నాగేశ్వర్, పొన్న శంకర్ పాల్గొన్నారు.



జక్రాన్‌పల్లి : ట్రాక్టర్లను ఊరేగిస్తున్న గ్రామస్తులు

ముప్కాల్:మండలకేంద్రంతోపాటు మండలంలోని వేంపల్లి, వెంచిర్యాల, నల్లూర్, రెంజర్ల, కొత్తపల్లి, నాగంపేట్ గ్రామాల్లో బుధవారం ఉగాది వేడుకలను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఇంటా ఉగాది పచ్చడి చేసుకున్నారు. ఆలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పచ్చడి తయారు చేసి గ్రామస్తులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కంఠేశ్వర్: నవదుర్గ దేవి మాత ఆలయంలో టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, ఉగాది వేడుకలను నిర్వహించారు. అనంతరం వేలేటి పశుపతి శర్మతో ఏర్పాటుచేసిన పంచాంగ శ్రవణం వినిపించారు. కార్యక్రమంలో ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ అలుక కిషన్, టిఎన్జీవో జిల్లా కార్యదర్శి సంఘం అమృత్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉద్యోగులు పాల్గొన్నారు.



మోపాల్‌లో..



ఆర్మూర్ :గోవింద్‌పేట్‌లో



కంఠేశ్వర్: టీన్‌జీవోల ఆధ్వర్యంలో

సాఫ్ట్‌బాల్‌లో గురుకుల విద్యార్థులకు ప్రథమ స్థానం



ప్రతిభ కనబరిచిన గురుకుల విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్

ఈ నెల 19న ఆర్మూర్ పట్టణంలోని గురుకుల సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాల క్రీడా మైదానంలో గుజరాతి గంగారం స్మారకార్థం నిర్వహించిన జిల్లా మినీ జూనియర్ (అండర్ - 12)సాఫ్ట్ బాల్ బాలుర విభాగంలో ఆర్మూర్ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు.

ఈ పోటీలలో గురుకుల విద్యార్థుల కృషి అభినందనీయమని పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఏ. దుర్గారెడ్డి. అన్నారు ఈ సందర్భంగా విద్యార్థులను వైస్ ప్రిన్సిపాల్ సంధ్యారాణి, శ్రీధర్, లక్ష్మణ్, మురళి, రాయుడు, జైపాల్, రాములు, వ్యాయామ ఉపాధ్యాయులు రాజేందర్, అర్జున్, పాఠశాల, కళాశాల నాన్ టీచింగ్ బృందం అభినందించారు.

నూతన కార్యవర్గం ఎంపిక



నూతన గంగపుత్ర సంఘం కార్యవర్గ సభ్యులు

నవతెలంగాణ-మోర్తాడ్

మండల కేంద్రంలోని గంగపుత్ర సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు నూతికట్టసవీన్ తెలిపారు. మాజీ అధ్యక్షుడు ఎర్ర పోచన్న అధ్యక్షతన జరిగిన సర్వేసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోగా అధ్యక్షునిగా నూతికట్ట సవీన్, ఉపాధ్యక్షులుగా తోపారం శశి, కార్యదర్శిగా ఎర్ర అంజయ్య, కోశాధికారిగా నూతికట్టు గంగ మోహన్ ఎన్నికైనట్లు తెలిపారు. సభ్యులుగా శంకర్, రాములు, అశోక్, సత్యనారాయణ, ఎర్ర శ్రీనివాస్, గంగాధర్, ప్రదీప్, సతీష్, గంగారం, జలగం ఎంపికైనట్లు తెలిపారు. ప్రతి నిత్యం అందుబాటులో ఉంటూ కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

పద్మశాలి సంఘాల కార్యవర్గం ఏర్పాటు



ఎన్నికైన పద్మశాలీ కార్యవర్గం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

శోభకృతు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని ఆయా గ్రామాల్లో పద్మశాలి సంఘ నూతన కార్యవర్గాలను ఎన్నుకున్నారు. ఉప్లూర్‌లో ఓం శ్రీ మొదటి పద్మశాలీ సంఘం నూతన అధ్యక్షులుగా అలిశెట్టి అరవింద్, ఉపాధ్యక్షులుగా జిందం శ్రీనివాస్, కార్యదర్శిగా నాగుల ప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా ఎనుగందుల శశిధర్, అంగరి రమేష్ ఎన్నికయ్యారు. ఓం మార్కండేయ పద్మశాలి సంఘం ఉప్లూర్ నూతన అధ్యక్షులు పోతు లింగమూర్తి, ఉపాధ్యక్షులు సాంబారు అశోక్, ప్రధాన కార్యదర్శి పోతు గణేష్, కోశాధికారిగా శ్రీమల్ల దేవన్న, కార్యవర్గ సభ్యులుగా అడిచర్ల అనిల్ ఎన్నికయ్యారు. కమ్మర్ పల్లి పద్మశాలి విజయ సంఘం నూతన అధ్యక్షులుగా చింత శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా చిలువేరి దామోదర్, కోశాధికారిగా అన్నం గణపతి, ప్రధాన కార్యదర్శిగా చాట్ల వాయు నరేందర్, కార్యవర్గ సభ్యులుగా వంగ నవీన్, సిలివేరి ప్రసాద్, చింత రామస్వామి, శ్రీమల్ల గంగాధర్, వన్నెల దాస్ గణేష్, చింత నందకుమార్, రేగుంట శంకర్, నాయిని అరుణ్ కుమార్, జిందం సురేందర్, కరిగం రమేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల్లో నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను సంఘ సభ్యులు అభినందించారు. అంతకుముందు సంఘ భవనంలో మార్కండేయ పూజను నిర్వహించి సభ్యులు ఉగాది పచ్చడిని స్వీకరించారు.

కష్టాల్లో ఉన్నవారికి అండగా మంత్రి



సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

కష్టాల్లో ఉన్నవారికి నేనున్నానని రాష్ట్ర రోడ్లు భవనాలు, గృహ నిర్మాణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అండగా ఉన్నారని బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తెడ్డు కిరిటి అన్నారు. బుధవారం మండలంలోని హాసా కొత్తూర్ గ్రామానికి చెందిన లింబాయికి రూ. 24,500, జెరేమ్లా గంగన్న కు రూ. 22వేలు ఆర్థిక సహాయం చెక్కులను బీఆర్ఎస్ పార్టీ నాయకులు లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి గ్రామ కో ఆర్డినేటర్ నోముల నరేందర్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ గడ్డం శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బక్కూరి గోపి, మాజీ ఎంపీటీసీ తెడ్డు రాజన్న, కట్ట చిరంజీవి, ఎలేటి లింగారెడ్డి, భూక్య మోహన్, పెద్ది కిరణ్, గడ్డం రాజేష్, కనుక నర్సయ్య, చిటికేసి గంగాధర్, వేంపల్లి కిషన్ గౌడ్, పోడేటి అవినాష్, ఆర్. మురళి, మాల రెడ్డి, దాస రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

మానవత్వాన్ని చాటిన మాలధారులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



మండలంలోని ఉప్లూర్‌లో బుధవారం హనుమాన్ మాలధారణ స్వాములు మానవత్వాన్ని చాటుకున్నారు. గ్రామంలోని శ్రీ బాల రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఉగాది పండుగ సందర్భంగా భక్తులు ప్రదక్షిణలు చేస్తుండగా ఒక చిన్నారి మెడలో నుండి బంగారు గొలుసు పడిపోయింది. గొలుసుపోయిన విషయం తెలుసుకొని చిన్నారి కుటుంబ సభ్యులు ఆలయంలో వెతికినప్పటికీ దొరకకపోవడంతో బాధతో వెళ్లిపోయారు. కొద్దిసేపటి తర్వాత అక్కడే ఉన్న ఆంజనేయ మాల ధారణ స్వాములకు బంగారు గొలుసు దొరికింది. పోగొట్టుకున్న చిన్నారి కుటుంబ సభ్యులను గుర్తించి బంగారు గొలుసు అందజేశారు. బంగారు గొలుసు అందించిన స్వాములకు చిన్నారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హనుమాన్ మాల ధారణ స్వాములు గంధం మురళి, సద్దుల రమేష్, విభూది అనిల్, కమ్మరి నరేష్, రాజన్న, పాల్గొన్నారు.

జనచైతన్య యాత్ర సభను విజయవంతం చేయండి

సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్

నవతెలంగాణ-ఆర్మూర్

జనచైతన్య యాత్ర సందర్భంగా ఈనెల 24న జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చౌక్‌లో సభ ఉంటుందని సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్ తెలిపారు. బుధవారం పట్టణంలోని యానంగుట్ట సుందరయ్య కాలనీలో కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటు పరం చేయటం, పేదలపై భారాలు మోపటం ధనవంతులకు రాయితీలు ఇవ్వడం పేద ప్రజలకు సబ్సిడీ మొత్తం కోతలు పెట్టడం, కార్మిక చట్టాలను మార్చి 4 కోట్లుగా మార్చడం ఉపసంహరించు కోవాలని జనచైతన్య యాత్ర చేపడుత న్నారని తెలిపారు. ఈ సభకు పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు విజయ రాఘవన్, సెక్రటేరియట్ సభ్యులు జాన్‌వెస్లీ, తీగలసాగర్, పాలడుగు భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్ రమ, ఎంవి రమణ, అడివయ్య హాజరవుతున్నా రని చెప్పారు. ఈ సభకు అధిక సంఖ్యలో పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, మేధావులు, ఉద్యోగులు, కార్మికులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో దత్తు, రాము, సాజిద్ ఖాన్, సాయిలు, ఆకాష్, యాస్మిన్ బేగం, షాహిదా బేగం, కొంత భాయ్, లక్ష్మి ,రామాబాయి, దత్తు, తదితరులు



కరపత్రాలు పంపిణీ చేసి మాట్లాడుతున్న వెంకటేష్

ఎస్ఎస్ఆర్ కళాశాలలో చలివేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-కంఠేశ్వర్

ఉగాది పండుగ సందర్భంగా ఎస్ఎస్ఆర్ కళాశాలలో చలివేంద్రాన్ని ఎస్ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎం మారయ్య గౌడ్, కుమారుడు ఎం. హర్షిత్ గౌడ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రోజురోజుకు ఎండలు ముదురుతున్న నేపథ్యంలో చలివేంద్రం ప్రారంభించామన్నారు. ఇటువైపుగా ఎక్కువమంది ఆసుపత్రులకు వెళ్తుంటారు కనుక చలివేంద్రం ప్రారంభించామని తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



భూమిపూజ చేసిన సంఘ సభ్యులు

మండలంలోని హసకొత్తూర్ లో పద్మశాలీ నూతన సంఘ భవన నిర్మాణానికి బుధవారం భూమి పూజ చేశారు. రాష్ట్ర రోడ్ల భవనాలు, గృహ నిర్మాణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సహకారంతో పద్మశాలి కమ్యూనిటీ హాలు కోసం రూ. 4 లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. ఇటీవలే కమ్యూనిటీ హాల్ నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్ లెటర్ ను మంత్రి సంఘ సభ్యులకు అందజేశారు. అందులో భాగంగా ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మార్కండేయ స్వామికి పూజ కార్యక్రమాలను నిర్వహించి సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘ సభ్యులు దాశ రాజేశ్వర్, నాయిని పురుషోత్తం, కుందారం శ్రావణ్, నాయిని మారుతి, జనార్దన్, వినయ్, గోవర్ధన్, దాశ రవి, చుక్కల లక్ష్మి నర్సయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెడ్డు కిరీటి, నోముల నరేందర్ రెడ్డి, గడ్డం శ్రీధర్ రెడ్డి, బక్కూరి గోపి, తెడ్డు రాజన్న, కట్ట చిరంజీవి, ఎలేటి లింగారెడ్డి, భూఖ్య మోహన్, పెద్ది కిరణ్, గడ్డం రాజేష్, కనుక నర్సయ్య, వేంపల్లి కిషన్ గౌడ్, పోడేటి అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

అనాథ శవానికి అంతక్రియలు

మానవత్వాన్ని చాటుకున్న ఆ ముగ్గురు

నవతెలంగాణ-ముప్కాల్



శవాన్ని అంత్యక్రియలకు తీసుకెళ్తున్న ఉపసర్పంచ్, వీఆర్‌ఏ

బాల్కొండ మండల కేంద్రం లోని మండల విద్యా శాఖ కార్యాలయం ఎదుట బుధ వారం గుర్తు తెలియని అనాథ శవం పడి ఉండడంతో గ్రామపంచాయతీ ఆధ్వ ర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. శవాన్ని ఆటో ట్రాలీలో శ్మశాన వాటికకు తరలించి అంత్యక్రియలు పూర్తి చేశారు. ఉప సర్పంచ్ షేక్ వహాబ్, వీఆర్ఏ నారాయణ. అజీమ్ ప్రత్యేక చొరవ తీసుకుని అనాథ శవానికి అంత్యక్రియలు పూర్తి చేయించారు. ఈ సందర్భంగా మండల వాసులు ఉప సర్పంచ్ షేక్ వహాబ్, వీఆర్ఏ నారాయణ, అజీమ్ తీరును ప్రశంసిస్తూ అభినందించారు.

గ్రామ అభివృద్ధి కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని బ్రాహ్మణపల్లిలో నూతన గ్రామ అభివృద్ధి కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొప్పు రాజేందర్. ఉపాధ్యక్షులుగా బోయిడి అశోక్, నాగుల నాగేష్, క్యాషియర్‌గా గోద ఇమ్మానుయేల్, ప్రధాన కార్యదర్శిగా సింగారం నాగభూషణం, సభ్యులుగా వివిధ కులాల వారిని నియమించినట్టు కొప్పు రాజేందర్ తెలిపారు. కార్యవర్గం గ్రామ అభివృద్ధి కమిటీకి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేవరాజ్, ఎంపీటీసీ సభ్యులు పోతే రాజు, తదితరులు పాల్గొన్నారు.

సర్వసమాజ్ ఉపాధ్యక్షులు, కార్యదర్శుల ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని సర్వసమాజ్ ఉపాధ్యక్షుడిగా వైద్య రవీందర్, ప్రధాన కార్యదర్శిగా కర్తన్ దినేష్‌తో సర్వసమాజ్ అధ్యక్షుడు ఆకుల రాజుతో బుధవారం ప్రమాణ స్వీకారం చేయించారు. క్షత్రియ సమాజ్ నుంచి ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శితోపాటు సభ్యులుగా నూతన్ శ్రీనివాస్, దొండి శ్యామ్, బారడ్ బాలాజీ రావులకు పూలమాలలు, శాలువాలు వేసి ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో క్షత్రియ సమాజ్ అధ్యక్ష, కార్యదర్శులు హజారీ మదన్మోహన్, బారడ్ గంగా మోహన్, ఉపాధ్యక్షులు రెడ్డి ప్రకాష్, పండిత్ ప్రేమ్, డీకే శ్రీనివాస్, కోశాధికారి వైద్య సంజయ్, సంయుక్త కార్యదర్శులు హజారి రమేష్, బారడ్ కిషోర్, సంతని విజయ్, మాజీ అధ్యక్షుడు పడాల్ గణేష్, సభ్యులు షికారి రాజు, దొండి ఈశ్వర్, సాత్‌పుతే శ్రీనివాస్, సత్యనారాయణ, కర్తన్ నవీన్, గటడి గంగాధర్ (బాబు), జెస్సు వినోద్, పోహార్ నవీన్, రాజేశ్వరరావు, విద్యాసాగర్, దొండి శ్రీనివాస్, కర్తన్ రవి, గంగా మోహన్, సుభేష్ వర్మ, యువజన సమాజ్ మాజీ అధ్యక్ష, కార్యదర్శులు జీవి ప్రశాంత్, శ్రీను, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



ప్రమాణస్వీకారం చేసిన సర్వసమాజ్ ఉపాధ్యక్షులు, కార్యదర్శి

ఆజాదీక అమృత మహొత్సవ పుస్తకాలు అందజేత

నవతెలంగాణ-ఆర్మూర్



పుస్తకం అందజేస్తున్న పట్వారి తులసి

పట్టణంలోని ప్రముఖ న్యాయవాది భూపతిరెడ్డి, చిలుక కిష్టయ్య లకు సామాజిక సేవకులు పట్వారి తులసి రూపొందించిన ఆజాది అమృత్ మహొత్సవం అంశాల పుస్తకాన్ని బుధవారం అందజేశారు ఈ సందర్భంగా భూపతి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు, యువతకు అవసరమయ్యే చరిత్రాత్మక అంశాలు ఒకే పుస్తక రూపంలో రూపొందించడం అభినందనీయమని, వీరి సేవలు నేటి తరానికి ఆదర్శమని అన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రమైన రెంజల్ గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ ఎమ్మెస్ రమేష్‌కుమార్, సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. రెంజల్ గ్రామంలోని గైని ఆనంద్‌కు రూ.60వేలు, నేహా బేగంకు రూ.26000, తదితరులకు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు రఫిక్, అంజయ్య, అగ్గు నారాయణ, సాయగౌడ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న సర్పంచ్

పెద్దఎడ్గిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని పెద్దఎడ్గిలో ఉపాధిహామీ నిధులతో రూ.20లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను సర్పంచ్ అస్పత్‌వార్ వినోద్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వినోద్ మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్, మాజీ విండో వైస్ చైర్మెన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

ఉషశ్రీ పాఠశాల వార్షికోత్సవం

- అలరించిన చిన్నారుల డ్యాన్సులు



డ్యాన్సులు చేస్తున్న చిన్నారులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని బోర్గం సమీపంలోనున్న ఉషశ్రీ పాఠశాల ఆరో వార్షికోత్సవం పురస్కరించుకొని చిన్నారుల నృత్య ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. డీజే టిల్లు పాటకు చిన్నారుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. పాఠశాల యాజమాన్యం వార్షిక నివేదికను తెలియజేసిన అనంతరం వక్తలను ఘనంగా సన్మానించారు. పాఠశాల కరస్పాండెంట్లు రాజేశ్వర్‌గౌడ్, నసీర్ వార్షికోత్సవంలో పాల్గొన్న వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంఈవో గణేష్‌రావు, జడ్పీటీసీ మేక విజయ సంతోష్, విద్యా వికాస్ వ్యవస్థాపకులు శ్రీనివాస్, ఉషోదయ కాలేజ్ వ్యవస్థాపకులు సూర్యప్రకాశ్‌రెడ్డి, దత్తు కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన సుభాష్‌రెడ్డి



పంటలను పరిశీలిస్తున్న సుభాష్‌రెడ్డి

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని ధర్మారావుపేట్ గ్రామంలో అకాల వర్షంతో నేలకొరిగిన మొక్కజొన్న, వరి పంటలను కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి గ్రామ రైతులతో కలిసి పంట పొలాలు తిరుగుతూ బుధవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఆరుగాలం కష్టపడి పండించిన రైతు పంట అకాల వర్షంతో పూర్తిగా నాశనమైందన్నారు. అక్కడినుంచే వ్యవసాయ శాఖకు సంబంధించిన అధికారులతో మాట్లాడి రైతులకు న్యాయం చేయాలని కోరారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే సర్వేలు చేయించి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట కామారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మద్దెల బాగయ్య, నాయకులు కోతి లింగారెడ్డి, గౌస్, మధుసుధన్‌రెడ్డి, రాజయ్య, జగ్గ బాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ దీక్ష పరులకు రూ.25వేల విరాళం

నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని హనుమాన్ దీక్ష సేవా సమితికి బుధవారం బోధన్ ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ సతీమణి ఆయేషా ఫాతిమా రూ.25000 హనుమాన్ దీక్ష సభ్యులకు విరాళంగా అందించారు. కార్యక్రమంలో నాగన్‌పల్లి మధు, బీఆర్ఎస్వీ కన్వీనర్ వడ్ల సతీష్ చారి, హనుమాన్ దీక్షా సమితి సభ్యులు కన్నయ్య నవీన్ పాల్గొన్నారు.

మత్తడి పోచమ్మ ఆలయం వద్ద ఎడ్లబండ్ల ప్రద్రర్శన



ఎడ్లబండ్ల ప్రదర్శనలో గ్రామస్తులు

నవతెలంగాణ-లింగంపేట్

ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని లింగంపేట్ మండల కేంద్రంలోని పెద్దవాగు సమీపంలో గల ఆదిపరాశక్తి మత్తడి పోచమ్మ జాతర ఉత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచి మత్తడి పోచమ్మ ఆలయం వద్దకు అమ్మవారి దర్శనార్థం వందలాదిమంది భక్తులు మొక్కలు తీర్చుకున్నారు. వేలాది మంది భక్తులు అమ్మవారి దర్శనం కోసం రావడంతో భక్తుల సౌకర్యం క్యూలైన్ ఏర్పాటు చేశారు. సాయంత్రం 4 గంటల నుంచి ఎడ్లబండ్ల ప్రదర్శన నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు దూర ప్రాంతాలకు చెందిన వారు అమ్మవారి మొక్కు తీర్చుకోవడానికి ఎడ్లబండ్లను అలంకరించి ఆలయం చుట్టూ ఐదుసార్లు ప్రదర్శన నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. లింగంపేట్ ఎస్ఐ శంకర్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.

కందకుర్తిలో యువత రక్తదానం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కందకుర్తి గ్రామంలో కేశవ సేవా సమితి ఆధ్వర్యంలో యువత రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ జన్మదిన పురస్కరించుకొని యువత రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు కేశవ సేవా సమితి పేర్కొంది.

వస్త్రాలు సమర్పించిన మున్సిపల్ చైర్మన్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఉగాది పర్వదినం పురస్కరించుకుని బుధవారం ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ దంపతులు స్థానిక శ్రీ శ్రీ శ్రీ ముత్యాల పోచమ్మ అమ్మవారికి నూతన వస్త్రాలను సమర్పించి, ఒడిబియ్యం ఇచ్చారు.

నేడు మంబోజిపేట్ తండాలో సేవాలాల్ బిక్ష

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని మంబోజీపేట్‌తండాలో గురువారం సేవాలాల్ దీక్ష కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు గ్రామ యువకులు నరేష్ తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన గిరిజనులు సేవాలాల్ మాల ధరించిన స్వాములు ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్, లింగంపేట్, గాంధారి ఇతర మండలాలకు చెందిన సేవాలాల్ మాల ధరించిన భక్తులు పెద్ద ఎత్తున తరలి రావాలన్నారు. సురేందర్ మహారాజు ఆధ్వర్యంలో బిక్ష కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఘనంగా ఉగాది వేడుకలు

- పంట పొలాల్లో పూజలు నిర్వహించిన రైతులు
- పలుచోట్ల ఎడ్లబండ్ల ప్రదర్శన

నవతెలంగాణ-విలేకరుల బృందం

బిచ్కుంద : భూమి తల్లినే నమ్ముకున్న రైతులు తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండుగను పురస్కరించుకొని బుధవారం రైతులు తమ పంట పొలాలకు వెళ్లి పూజలు చేసి కొత్త సంవత్సరం వ్యవసాయ పనులను ప్రారంభించారు. రైతులు ఎంతో నిష్ఠతో ఉదయాన్నే ఇంటిని, ఇంటి పరిసరాలను శుభ్రం చేసి కళ్యాపుచల్లి నూతన వస్త్రాలు ధరించి పెరుగన్నం, శనగకూర తదితర వంటకాలు తయారు చేసుకుని వ్యవసాయ పనిముట్లు గొడ్డలి, కొడవలి, ఎరువును, వ్యవసాయ సామాగ్రిని ఒక గంపలో చేర్చుకొని రైతులు తన నెత్తిన పెట్టుకొని ఇంటి నుంచి బయలుదేరిన నుంచి తమ పంట పొలాల్లోకి వెళ్లే వరకు ఎవరితో మాట్లాడకుండా జంబిచెట్టుకు, పంచపాండవుల విగ్రహాలకు తమ వెంట తీసుకువచ్చిన వ్యవసాయ పనిముట్లకు పూజలు నిర్వహించి పెరుగన్నం, శనగకూర నైవేద్యంగా సమర్పించారు. అనంతరం పంట పొలాల్లో తమ వెంట తీసుకువచ్చిన ఆవు పేడ ఎరువును చల్లారు. ప్రతీ సంవత్సరం ఉగాది పండుగన వ్యవసాయ పనులకు ముహూర్తం చేయడంతో వ్యవసాయ పనులు మొదలవుతాయని ఆనవాయితీగా వస్తున్న సంప్రదాయాన్ని రైతులు ఇప్పటికీ కొనసాగిస్తున్నారు. పుష్కలమైన వర్షాలు పడి దిగుబడితో కూడిన పంటలు పండి రైతులు లాభాలు పొంది అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని రైతుల ఆకాంక్షించారు.



జుక్కల్ మండల కేంద్రంలో ఉగాది వేడుకలు..



దోమకొండలో ఎడ్లబండ్ల ప్రదర్శన ప్రారంభం..

జుక్కల్ మార్కండేయ మందిరంలో ఉగాది వేడుకలు

జుక్కల్ : మండల కేంద్రంలోని పద్మశాలి మండల సంఘం ఆధ్వర్యంలో శోభకృత నామా సంవత్సరం తెలుగు ఉగాది పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం జిల్లా కార్యదర్శి బోడ సాయిలు మాట్లాడుతూ.. తెలుగు సాంప్రదాయం షడ్రుచుల పచ్చడి సేవనం ఆరోగ్యానికి ఔషధం లాంటిదని వివరించారు. పచ్చడి తయారీలో ప్రకృతిపరంగా లభించే వేపపువ్వు, మామిడి పిందెలు, కొత్త చింత పండు, మిరియాలు, బెల్లం, సయింధ్రవ లవణం, తదితర వస్తువులతో తయారు చేసిన షడ్రుచుల పచ్చడి ఔషధంలా పని చేస్తుందని అన్నారు. నిత్య జీవితంలో ఉపయోగపడే పంచాంగ శ్రవణం, ద్వాదశ రాశుల ఫలితాలు, తిథి, వారం, నక్షత్రాల గురించి వివరించారు. ముఖ్య అథితిలుగా స్థానిక సర్పంచ్ బొంపెలి రాములు, సంఘం నాయకులు ఉప్పులంచే శంకర్, బోడ సాయిలు, యూ.హన్మండ్లు, మెర్గే పండరి, రమేష్, కడచిరే అంజయ్య, డా.సత్యం నారాయణ, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



సదాశివనగర్‌లో..



గాంధారి : జెండా ఎగురవేస్తున్న ముదిరాజ్‌లు

మండలంలోని వివిధ గ్రామాల్లో ముదిరాజ్ జెండా ఆవిష్కరణ..

గాంధారి : మండలంలోని మేడిపల్లి, గుర్జాల్, చెన్నాపూర్, పోతంగల్, తిమ్మాపూర్, బుర్గుల్ తదితర గ్రామాల్లో ఉగాది పండుగను పురస్కరించుకుని ముదిరాజ్ కులస్తులు జెండాను ఆవిష్కరించారు. అనంతరం హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని మేడిపల్లి గ్రామంలో ముదిరాజ్ జెండాను సర్పంచ్ మల్లేబోయిన నారాయణ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్ : మండలంలోని అన్ని గ్రామాల్లో శోభకృత నామ సంవత్సరం సందర్భంగా అన్ని గ్రామాల్లో పంచాంగ పఠనం చేశారు. మర్కల్ గ్రామంలో నూతన సంవత్సరం పురస్కరించుకుని గ్రామంలోని అన్ని దేవాలయాల చుట్టూ ఎడ్ల బండ్ల ప్రదర్శన చేశారు. మరికొందరు ట్రాక్టర్‌లను ప్రదర్శన చేశారు. యువకులు ప్రత్యేకమైన నూతన దుస్తులు ధరించారు. అడ్లూర్ ఎల్లారెడ్డిలో కోలా టలు ఆడారు. లింగంపల్లి గ్రామంలో జడ కోప్పు వేశారు. అన్ని గ్రామాల్లో దేవాలయంలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రారంభమైన వ్యవసాయ పనులు..

పిట్లం : మండలంలోని ఆయా గ్రామాలలో శోభకృత నామ సంవత్సర ఉగాది పండుగ వేడుకలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రైతులు వేకువ జామునే తలంటు స్నానాలు నిర్వహించుకొని ఎరువు (పేడ)ను పంట చేనులలో వెదజల్లి వ్యవసా య పనులను ప్రారంభించారు. అనంతరం కుటుంబ సభ్యులతో పచ్చడి సేవించి పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. కాగా పంచాయతీ, చావిడి, ఆర్య సమాజ్‌ల వద్ద వేద పండితులు తెలుగు నూతన సంవత్సరాది పంచాంగ పటనం నిర్వహించి, ఉగాది పచ్చడిని అందజేశారు. పంచాంగ పటనం కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

దోమకొండ : మండల కేంద్రంలోని ఉగాది పండగ సందర్భంగా ఎడ్ల బండ్ల ప్రదర్శన ర్యాలీ ఊరేగింపును చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బ్రిటిష్ రాయబారి, గడికోట వారసులు కామినేని అనిల్, ఎంపీపీ శారదా నాగ రాజు, ప్రజాప్రతినిధులు హాజరై ర్యాలీని ప్రారంభించారు. ఎడ్ల బండ్ల ఊరేగింపును వీక్షించేందుకు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో వచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తీర్మాల్‌గౌడ్, నాయకులు శేఖర్, నర్సరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంబంలో ఉగాది సంబురాలు..

వర్ని : రుద్రూర్ మండలంలోని అంబం.(ఆర్) గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ జెండాను ఎగరవేసి ఉగాది పండుగను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కోర్వ భాగ్య-భూషణ్, ముదిరాజ్ సంఘం సభ్యులు ఆత్కూరి హన్మాండ్లు, గంగలో గంగారాం, మూఢ పోశెట్టి, మూడ ప్రభాకర్, ఉషం వీరయ్య, ఆత్కూరి మహేష్, మూడ శ్రీకాంత్, శ్రీనివాస్, బడే రాము, బడే వినోద్, గంగలి రాములు, రేపల్లి పోశెట్టి, రేపల్లి శ్రీనివాస్, పున్న పోశెట్టి (బద్రి), పున్న లక్ష్మణ్, కోర్వ సాయితేజ, రేపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కుస్తీ పోటీలు



గాంధారిలో తలపడుతున్న మల్లయోధులు



రెంజల్ మండలంలో..

నవతెలంగాణ-గాంధారి/రెంజల్

మండలంలోని నేరల్ గ్రామంలో బుధవారం నిర్వహించిన కుస్తీ పోటీలు ఆకట్టుకున్నాయి. గ్రామంలో మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఆరు గంటల వరకు సుమారు 80 కుస్తీ పోటీలు నిర్వహించారు. 6 వెండి కడియాల కుస్తీ పోటీలు నిర్వహించారు. కుస్తీ పోటీలకు రూ.50 వేల కుస్తీ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ శివ నోళ్ళ సుజాత సాయిలు, ఉప సర్పంచ్ సునీత నానక్ సింగ్, గ్రామకమిటీ సభ్యులు, గ్రామస్తులు, ఉమ్మడి జిల్లా మల్లయోధులు, కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాంతాల మల్లయోధులు పాల్గొన్నారు.

రెంజల్ : మండలంలోని కళ్యాపూర్, బోర్గాం గ్రామాలలో కుస్తీ పోటీలు ఘనంగా నిర్వహించారు. గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కుస్తీ పోటీలను నిర్వహించగా మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి మల్లయోధులు విచ్చేశారు. రూ.100, 200, 500 నుంచి మొదలుకొని ఐదు తులాల వెండి కడియం చివరి కుస్తీగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కల్లాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షులు గాండ్ల నాగరాజు, కార్యదర్శి శంకర్, కాశం సాయిలు, మోహన్, కిన్నెర మోహన్, శ్రీనివాస్, బోర్గం గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పురం లక్ష్మణ్, పోతన్న, మేక సంతోష్, నడిపి నాగన్న, సాయిరెడ్డి పాల్గొన్నారు.

రైతులకు అవగాహనా సదస్సు

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని జాన్కంపేట్ గ్రామంలో గల రైతు వేదికలో గిడ్డంగుల అభివృద్ధి నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు అవగాహనా సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డబ్ల్యూడీఆర్ఏ సంస్థ ప్రోగ్రాం డైరెక్టర్ శ్యాంకుమార్ మాట్లాడుతూ.. వ్యవసాయ గిడ్డంగులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. రైతులు పండించిన పంటకు మార్కెట్లో ధర లేనప్పుడు గిడ్డంగుల్లో వారి ధాన్యాన్ని నిలువ ఉంచుకోవాలని, నిలువ ఉంచిన పంటలకు నిబంధనల ప్రకారం రుణాలు ఇవ్వనున్నట్టు తెలిపారు. రైతుల సంక్షేమం కోసం డబ్ల్యూడీఆర్ఏ సంస్థ తగు చర్యలు తీసుకుంటుందని అన్నారు. గిడ్డంగుల్లో నిల్వ ఉంచిన పంటలకు మార్కెట్‌లో గిట్టుబాటు ధర వచ్చినప్పుడు వాటిని రైతులు అమ్ముకునే విధంగా తాము సహకరిస్తామని వారు వివరించారు. డబ్ల్యూడీఆర్ఏ ద్వారా రైతులకు ఎన్నో పథకాలు అమలు చేస్తున్నట్టు తెలిపారు. రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి రైతు సహకార సంఘాల్లో సభ్యత్వం కలిగి ఉండాలన్నారు. ప్రతి సహకార సంఘం పరిధిలో గోదాములు నిర్మిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ మిద్ద నరేందర్, మండల వ్యవసాయ అధికారి సిద్ధిరామేశ్వర్, ఉప సర్పంచ్ విజయ్‌కుమార్, మాజీ సహకార సంఘం అధ్యక్షులు బండారి లక్ష్మణ్, ఓర్సు పోతున్న, సహకార సంఘం పాలకవర్గ సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డైరెక్టర్

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

- ఎడపల్లి ఎంపీపీ కె.శ్రీనివాస్

నవతెలంగాణ-ఎడపల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రెండో విడత కంటి వెలుగు పథకాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎడపల్లి ఎంపీపీ కె.శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని ఏఆర్‌పీ క్యాంప్ గ్రామపంచాయతీలో ఆయన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయనతోపాటు స్థానిక సర్పంచ్ గంగన్నగారి అలేఖ్య మహేష్‌గౌడ్ ఉన్నారు. ఎడపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో కంటి వెలుగు కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఎంపీపీ శ్రీనివాస్ గుర్తు చేశారు. ఇప్పటివరకు సుమారు 3000ల మందికిపైగా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకున్నట్టు ఆయన గుర్తు చేశారు. దగ్గరగా దూరపు చూపుతో ఇబ్బందులు పడుతున్న వారికి కంటి వైద్యులు పరీక్షలు నిర్వహించిన అనంతరం అద్దాలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్టు వివరించారు. స్థానిక గ్రామ ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు కంటి వెలుగు వైద్య సిబ్బందికి తమ వంతు సహకారాన్ని అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గంగన్నగారి అలేఖ్య మహేష్‌గౌడ్, ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాజకుమార్, ఆసుపత్రి పాలనాధికారి రాములు, కంటి వెలుగు వైద్యులు శ్రీకాంత్, డీఈఓ ప్రశాంత్, వైద్య సిబ్బంది ఆశావర్కర్లు, అంగన్వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంపౌండ్‌వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎంపీపీ

నవతెలంగాణ-బోధన్

సాలూరా మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో బోధన్ ఎంపీపీ బుద్దె సావిత్రి దండోరా కమ్యూనిటీ హాల్‌కు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ సాలూర దండోరా కమ్యూనిటీ హాల్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ.5లక్షల సీడీపీ నిధుల నుంచి మంజూరు చేశారని తెలిపారు. రాబోయే రోజులలో మరిన్ని నిధులు మంజూరు చేసి కాంపౌండ్ వాల్ నిర్మాణానికి పూర్తిచేస్తామని తెలిపారు. అలాగే సాలూరు మండలంలో ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు పూర్తి చేయుటకు కోట్ల రూపాయల నిధులను ఎమ్మెల్యే షకీల్ ఆమేర్ మంజూరు చేశారని తెలిపారు. కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిధులు మంజూరి చేసిన ఎమ్మెల్యే షకీల్ ఆమేర్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బుద్దె సావిత్రి, సొసైటీ చైర్మెన్ అల్లె జనార్ధన్, ఐడీసీఎంఎస్ డైరెక్టర్ రాజాగౌడ్, గ్రామపెద్దలు సురేష్ పటేల్, కండెల సంజీవ్, శివకాంత్ పటేల్, సింగడి పాండు, కేజీ గంగారాం, కన్నె సాయరెడ్డి, వెంకటి పటేల్, సరిడే సాయిలు, సాలెన్ సంజీవ్, మాదిగ మేధావుల ఫోరం జిల్లా సహాయ కార్యదర్శి లింబూరి లక్ష్మణ్, నాయకులు మేత్రి లింబయ్య, మొండూర్ లాలయ్య, మారయ్య, లస్మయ్య, చంటి, నాగురావు, అశోక్, వీరేషం, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

మదన్‌మోహన్.. ఖబడ్దార్

- ఎన్ఎస్‌యూఐ కామారెడ్డి నియోజకవర్గ అధ్యక్షుడు ఐరన్ సందీప్

నవతెలంగాణ-కామారెడ్డిటౌన్

మదన్ మోహన్.. ఖబడ్దార్ అని ఎన్ఎస్‌యూఐ కామారెడ్డి నియోజకవర్గ అధ్యక్షుడు ఐరన్ సందీప్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోనే కాకుండా ఉమ్మడి రాష్ట్రంలోనే ఎందరికో రాజకీయ ఓనమాలు నేర్పించిన వ్యక్తి.. షబ్బీర్ అలీ అని తెలిపారు. షబ్బీర్ అలీ ఆశీర్వాదంతో రాజకీయంగా ఎదిగిన వారిలో మదన్‌మోహన్ ఒకడని, టీడీపీ నుంచి ఎంపీగా పోటీ చేసినప్పుడు నీకు వచ్చిన ఓట్లు ఎన్ని ? ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో చేరగానే మూడు నెలల్లోపు నీకు ఎంపీ టికెట్ ఇప్పించారని, అది ఎవరి దయ వల్ల టికెట్ సాధ్యమయ్యిందో ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. షబ్బీర్ అలీ ఒక నీతి నిజాయితీ నిబద్ధత గల నాయకుడని.. ఒడినా, గెలిచినా.. 35 సంవత్సరాలుగా ఒకే పార్టీలో ఉన్నారని తెలిపారు.

రుద్రూర్‌లో శ్రీరామ మందిర నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-వర్ని

రుద్రూర్ మండల కేంద్రంలో శ్రీ రామ మందిరం నిర్మాణానికి బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జి పోచారం సురేందర్‌రెడ్డి బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఆలయ నిర్మాణానికి రూ.40లక్షలు నిధులు మంజూరు చేశారని తెలిపారు. నియోజకవర్గంలో దేవాలయాలకు, ప్రహరీ గోడలకు, అన్ని కులాలకు సంబంధించిన దేవాలయాల నిర్మాణానికి స్పీకర్ కృషితో నిధులు మంజూరు చేసి నిర్మాణాలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఉగాది పండుగ సందర్భంగా ఉమ్మడి మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నారోజి గంగారం, ఎంపీపీ సుజాత నాగేందర్, మండల అధ్యక్షులు పత్తి లక్ష్మణ్, పీఏసీఎస్ చైర్మన్ సంజురెడ్డి, గ్రామపెద్దలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న సురేందర్‌రెడ్డి

నవతెలంగాణ
నిజామాబాద్-కామారెడ్డి 4
గురువారం 23 మార్చి 2023

మద్యానికి బానిసై ఆత్మహత్య

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని మూడవ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తి మద్యానికి బానిసై ఆత్మహత్య చేసుకున్నాడు. మూడవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రావణ్ కుమార్ వివరాల ప్రకారం.. నాందేవాడ, నిజామాబాద్ కు చెందిన హట్కరి కందేరావు(38) గంజ్‌లో కూలీ పనిచేసేవాడు. మద్యానికి బానిసై భార్యను కొట్టేవాడు. దీంతో ఆమె ఇద్దరు ఆడ పిల్లలతో కలిసి ఎనిమిదేళ్లకింద తన పుట్టింటికి వెళ్ళిపోయింది. అప్పటి నుండి తన తల్లి మంగళ్ బాయితో కలిసి నాందేవ్‌వాడలో ఉంటున్నాడు. భార్య కాపురానికి రావడం లేదని, మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది ఈనెల 21న తన ఇంట్లోనే దీరతో దూలానికి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు.

వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని మూడో పోలీస్ స్టేషన్ పరిధిలో అదృశ్య కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ బుధవారం తెలిపారు. అంబేద్కర్ కాలనీ, నిజామాబాద్ కు చెందిన ఎనుగందుల రాములు (52) కూలీ పని చేస్తూ జీవిస్తాడు. ఈనెల 6న ఉదయం పనికి వెళ్తున్నాను అని చెప్పి వెళ్లి తిరిగి రాలేదు. ఆయన భార్య ఎనుగందుల గంగామణి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. వివరాలు తెలిసినవారు మూడో పోలీస్ స్టేషన్, నిజామాబాద్ ఎస్సై ఫోన్ నం.8712659839 లేదా 08462220350 కు తెలపాలని చెప్పారు.

నెలల తరబడి వేతనాల బకాయిలు

రాష్ట్రమహాసభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

సీఎం కేసీఆర్ మాటలతో కడుపు నింపుతూ నెలల తరబడి వేతన బకాయిలు పెండింగ్ పెట్టడంతో కార్మికులు ఆత్మహత్యలకు గురవుతున్నారని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర అధ్యక్షులు దాసు, ఉపాధ్యక్షులు ఎండి కాజా మొయినుద్దీన్ అన్నారు. నగరం లోని ఎన్ఆర్ భవన్‌లో గ్రామపంచాయతి కార్మికుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 25, 26, 27న మంచిర్యాలలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర మహాసభలను ఉంటాయని తెలిపారు. 2016 అక్టోబర్ 26 న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, రాష్ట్రంలో మూడు లక్షల కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఎనిమిది గంటల పని విధానం కొనసాగించాలని తెలిపారు.



నినాదాలు చేస్తున్న నాయకులు

కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కి కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తుందని అన్నారు. జాతీయోద్యమం సందర్భంగా ప్రైవేట్ సంస్థలను ప్రభుత్వ రంగ సంస్థలుగా మార్చాలని నినదించిన భారతావనిలో మోడీ, అమిత్‌షాలు ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వచ్ఛ భారత్‌లో క్రియాశీల పాత్ర నిర్వర్తిస్తున్న సఫాయి కార్మికులను సన్మానించి, వేతనాలు పెంచకుండా ఆకలితో చంపడం సరైంది కాదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పంచాయతీ కార్మికుల పర్మినెంట్ విషయం పక్కకు పెట్టిందని, కనీస వేతనం ఇవ్వకుండా మాటలతో కడుపు నింపుతోందని అన్నారు. నెలల తరబడి వేతన బకాయిలు పెండింగ్లో పెట్టడంతో కార్మికులు ఆత్మహత్యలకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ ఉద్యోగి సిబ్బంది క్రమబద్ధీకరణ చేయాలని, లేకుంటే మరోసారి ఉద్యమించాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రజారోగ్యం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా ఇబ్బంది పడితే చరిత్ర క్షమించదని అన్నారు. సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్, జిల్లా నాయకులు నారాయణ, నవీన్, మోహన్, సుధాకర్, భూమన్న, పోశెట్టి, శ్యాంసన్, గంగామణి, నాగమణి, సుమన్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

24న అధికారులకు, ప్రజాప్రతినిధులకు సత్కారం

నవతెలంగాణ-ఆర్మూర్

జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ఈనెల 24 శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 9 థీమ్స్ ఆధారంగా నేషనల్ పంచాయతీ అవార్డ్స్‌కు ఎంపికైన ప్రజా ప్రతినిధులు, అధికారులను సత్కరించేందుకు సన్మాన సభ నిర్వహిస్తున్నట్టు మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ పస్క నర్సయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

పేపర్ లీకేజీపై సిట్టింగ్‌జడ్జితో విచారణ చేయించాలి

నవతెలంగాణ-నిజామాబాద్

టీఎస్‌పీఎస్‌సీ ప్రశ్నపత్రాల లీకేజీపై హైకోర్టు, లేదా సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ చేపట్టాలని ఇందూర్ అన్‌ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు తార్ల కీర్తికుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పరీక్షల ప్రశ్నపత్రాలను మార్చి మళ్లీ కొత్తవి రూపొందించాలని కోరారు. ఉద్యోగాల కోసందరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులకు అప్పటి వరకు ఉచిత శిక్షణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పోరాటయోధుల వర్ధంతి సభలు విజయవంతం చేయాలి

- పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 92వ వర్ధంతి సభలను జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి కోరారు. జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో భగత్ సింగ్ 92వ వర్ధంతి సభ పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 23న భగత్ సింగ్, రాజగురు, సుఖదేవుల 92వ వర్ధంతి సందర్భంగా దేశంలో జరుగుతున్న మత విద్వేష, ఉన్మాద దాడులకు వ్యతిరేక పోరాట నినాదంతో వర్ధంతి సభలు జరుపుకోవాలన్నారు. వలస పాలకుల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుతూ భారతీయ సమాజానికి ఇంక్విలాబ్ జిందాబాద్ అనే నినాదం ఇచ్చి బ్రిటిష్ సామ్రాజ్యవాదుల గుండెల్లో వణుకు పుట్టించిన విప్లవ యోధులను నేటితరం స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. భారతీయ సమాజాన్ని పట్టిపీడిస్తున్న మత విద్వేశాలను రూపుమాపాలన్నారు. నేడు దేశంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం మతతత్వ విధానమేనని దేశంలో మతవిద్వేషాలను పెంచి పోషిస్తూ ప్రశ్నించే వారిపై ఉక్కుపాదం మోపుతూ ప్రజాస్వామ్య హక్కులను కాల రాస్తూనే తిరిగి భగత్ సింగ్‌కు నిజమైన వారసులం మేమే అంటూ ముందు వరసలోకి వస్తున్న అభివృద్ధినిరోధకుల మతతత్వ శక్తుల పన్నాగాలను తిప్పికొట్టేందుకు నేటి విద్యార్థి యువతరం ముందుకు రావాలని ఆ స్ఫూర్తితోనే జరిగే భగత్ సింగ్ రాజగురు, సుఖదేవుల వర్ధంతి సభలలో విద్యార్థి-యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కోశాధికారి గోలేటి ప్రదీప్, జిల్లా నాయకులు భరత్, సాయి, శ్రీశైలం, హాస్టల్ కమిటీ సభ్యులు అజయ్, శివ, వంశీ, వరప్రసాద్ హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ-తలమడుగు

మండలంలోని కజ్జర్ల గ్రామంలో మార్చి 25న నిర్వహించే ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి సంబందించిన ఏర్పాట్లను బుధవారం ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు పరిశీలించారు. ఆత్మీయ సమ్మేళనం కోసం వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మండల నాయకులకు సూచించారు. సభ ప్రాంగణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ పార్టీ బోథ్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మొట్టె కిరణ్ కుమార్, స్థానిక ఉప సర్పంచ్ కాకర్ల ప్రశాంత్, పెద్ద చింతలపెల్లి దేవారెడ్డి, వెంకట్‌రెడ్డి, సుభాష్, మున్న, మల్లేష్‌యాదవ్ ఉన్నారు.

'చెట్టు తల్లి' పుస్తకావిష్కరణ

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

జిల్లాకు చెందిన బొల్లారం బాబన్న రచించిన చెట్టు తల్లి కవితా సంపుటిని ప్రసిద్ధ కవి తెలుగు విశ్వవిద్యాలయ మాజీ వైస్ ఛాన్స్‌లర్ ఆచార్య ఎన్.గోపి బుధవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్ కవులంటే తనకు అంతులేని ప్రేమాభిమానాలని, ఇక్కడి కవుల కవిత్వం అడివంత సహజ సిద్ధంగా ఉంటుందని కొనియాడారు. బాబన్నకు కవిత్వంలో ఇది తొలి అడుగు అయినా సరే ఆయనకు మంచి భవిష్యత్తు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉదారి నారాయణ పాల్గొన్నారు.

పల్లకి ఊరేగింపు

నవతెలంగాణ-కౌటాల

మండలంలోని గుండాయిపేట్ గ్రామంలో నూతన తెలుగు సంవత్సరాన్ని పురస్కరించుకొని నరేంద్రబాబా పల్లకిని ఊరేగించారు. అనంతరం హనుమాన్ మందిర్ వద్ద బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి ఉగాది పచ్చడ పంపిణీ చేసి పంచాంగ పఠనం చేశారు. నరేంద్రబాబా కమిటీ సభ్యులు, ఉప సర్పంచ్ చాప్లె లహంచు పటేల్, బూషి పోశం పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ కార్యాలయంలో గురువారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2.30గంటల ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లక్ష్మారెడ్డి, పడగంటి కిష్టయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వరంగల్‌కు చెందిన శరత్ మాక్సీ విజన్ కంటి దవాఖాన వైద్యులు పరీక్షలు చేస్తారని పేర్కొన్నారు. విశ్రాంత ఉద్యోగులు, పోలీస్, సింగరేణి ఉద్యోగులు, జర్నలిస్టులకు నగదు రహిత శస్త్రచికిత్సలు చేయనున్నట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ సేవలు హెల్త్ ఇన్సూరెన్స్ కార్డు కలిగిన వారికి చికిత్సలు చేస్తామని పేర్కొన్నారు.

మహిళా రైతులకు సన్మానం

సేవ్ గ్లోబల్ ఫార్మర్స్ ఆధ్వర్యంలో కార్యక్రమం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా మండలంలోని కొనసముందర్, అమీర్ నగర్, చౌట్ పల్లి, హాసకొత్తూర్ గ్రామాలలో బుధవారం సేవ్ గ్లోబల్ ఫార్మర్స్ సంస్థ ఆధ్వర్యంలో మహిళ రైతులను ఘనంగా సన్మానించారు. మహిళ రైతులు శ్యామల, సామ స్వాతి, గంగం బుజ్జక్క, అల్లకొండ స్వప్న, రాధారపు లక్ష్మిని సంస్థ సభ్యులు సత్కరించారు. ఈ సందర్భంగా సేవ్ గ్లోబల్ ఫార్మర్స్ సంస్థ అధ్యక్షుడు, ఎఫ్‌సిఐ డైరెక్టర్ ర్యాడ రవీందర్ ఆధ్వర్యంలో మూడేళ్ళుగా మహిళా రైతులకు ఈ గౌరవ సన్మాన కార్యక్రమలు నిర్వహిస్తున్నట్లు సంస్థ సభ్యులు తెలిపారు. 2017 లో ర్యాడ రవీందర్,



మహిళ రైతులను సన్మానిస్తున్న దృశ్యం

దుంపల నరేష్, ఆర్మూర్ శ్రవణ్‌లు స్థాపించిన ఈ సంస్థ ద్వారా కౌలు రైతు ఛాలెంజ్ ద్వారా ఎంతో మంది కౌలు రైతులకు బాసటగా నిలిచినట్లు తెలిపారు. సేవ్ గ్లోబల్ ఫార్మర్స్ సంస్థ ద్వారా ఎన్నో రైతు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. చరిత్రలో మొట్టమొదటి సారిగా మహిళ రైతులను గౌరవించిన సంస్థగా ఇటీవల గవర్నర్ తమిళిసై గుర్తించి రాజ్ భవన్ లో జరిగిన మహిళ దినోత్సవానికి సంస్థ సభ్యులను ఆహ్వానించినట్లు తెలిపారు. కరోనా సమయంలో సేవ్ ఫార్మర్ ఫస్ట్ అనే కాల్ సెంటర్ ని ప్రారంభించి దాదాపు 3 కోట్ల పంటకు నష్టం వాటిల్లకుండా కృషి చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు కొగురు అశోక్, ఆర్మూర్ శ్రీను, సుర సంజీవ్, ఎడ్ల శ్రీకాంత్, ప్రసాద్, అమీర్ నగర్ సర్పంచ్ పుప్పల గంగాధర్, నవీన్, శేఖర్, దుంపల గంగాధర్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

కవులు సమాజ నిర్దేశకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

సామాజిక బాధ్యతతో కవిత్వం రాస్తూ మంచి మార్పును తీసుకువస్తున్న సమాజ నిర్దేశకులు కవులు అని నగరమేయర్ దండు నీతూకిరణ్ అన్నారు. నిజామాబాద్ జిల్లా కవులకాణాచి అని, మన తెలంగాణభాష, సంస్కృతులను తరతరాలకు వారసత్వంగా అందిస్తున్న కవిలోకానికి అభినందనలు తెలిపారు. శోభకృత్ ఉగాది సందర్భంగా ఇందూరుయజ్ఞసమితి, సంస్కారభారతి, ఇందూరుయువత సంస్థల ఆధ్వర్యంలో బుధవారం ఓహోటల్లో పుస్తకావిష్కరణ కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా కవులు మల్లవరపు చిన్నయ్య, డ్టార్ శారదా హన్మాండ్లు, డాక్టర్ మద్దుకూరి సాయిబాబు, బుద్దె హన్మాండ్లుకు సాహిత్యపురస్కారాలు అతిథుల చేతు ల మీదుగా నాగభూషణం గుప్త అందించారు. ఈ ఉగాది వేడుకలలో డా.మధుసూదన శర్మ పంచాంగ పఠనం, కవిసమ్మేళనం, దారం గంగాధర్ రాసిన మబ్బులచాటు చంద్రుడు అనే కథల పుస్తకం, తొగర్ల సురేశ్ రాసిన మట్టికుండ పుస్తకం ఆవిష్కరించారు. కార్యక్రమంలో అతిథులు డాక్టర్ వి.త్రివేణి, వి.పి.చంద న్‌రావు, పొద్దుటూరి మాధవీలత, గంట్యాల ప్రసాద్, డాక్టర్ కాసర్ల నరేశ్ రావు, మేక రామస్వామి, లక్ష్మణ్, కందకుర్తి ఆనంద్, బిబిసి ప్రవీణ్, అరుంధతి, తదితరులు పాల్గొన్నారు.



కవులను సన్మానిస్తున్న పలువురు

అనంతరం అతిథులను, కవులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

పేపర్ లీకేజీ సర్వసాధారణమా.?

నవతెలంగాణ-కెరమెరి

హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్రలో భాగంగా సీఎల్‌పీ నేత బట్టి విక్రమార్క, చేపట్టి పాదయాత్ర మంగళవారం రాత్రి కెరమెరికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ సర్వసాధారణమని మాట్లాడిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మంత్రిగా ఉండటానికి అర్హత లేదని విమర్శించారు. ఆయన చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకునే వరకు రాష్ట్రంలో ఎక్కడ తిరగకుండా యువత నిరుద్యోగులు అడ్డగించాలన్నారు. కొలువుల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో లేక లేక నోటిఫికేషన్ జారీ చేసి, ప్రశ్నాపత్రం లీకేజీ చేసి వాళ్లకు కావాల్సిన వారికి అమ్ముకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ గుర్తుపై గెలిచిన స్థానిక ఎమ్మెల్యే సక్కు రాత్రికి రాత్రే పార్టీ మారి నియోజకవర్గ ప్రజలను మోసం చేశారని విమర్శించారు. గిరిజనుల సమస్యలపట్ల పోరాటం చేస్తానని ఎమ్మెల్యేగా గెలుపొంది నియోజకవర్గ ప్రజలను మోసం చేశారు. రాత్రి ఝరి గ్రామంలో బస చేశారు. బుధవారం బారేమోడీ గ్రామంలో రైతులతో కలిసి ఆరుకోవడం (ఏరువాక) కార్యక్రమంలో పాల్గొన్నారు. గిరిజనులతో కలిసి, ఇక్కడి రైతుల ఆచార, సాంప్రదాయం ప్రకారం ఉగాది రోజున వ్యవసాయ పనులు ప్రారంభించడానికి ఎద్దులకు, నాగలికి చేసే పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

గిరిజనులు ఆత్మగౌరవంతో బతకాలి

గిరిజనులు ఆత్మగౌరవంతో బతకాలని యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ నాయకత్వంలో తీసుకువచ్చిన అటవీ హక్కుల చట్టం ద్వారా భూపట్టాల పంపిణీ కాంగ్రెస్ హయాంలో చేసినట్టు గుర్తు చేశారు. ఆసిఫాబాద్ నియోజకవర్గంలో 476 గ్రామాలకు శుద్ధి చేసిన మంచినీటి జలాలు అందించడానికి 2009 జూలై 19 ఆదివారం రోజున ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఝరి గ్రామాన్ని వేదికగా చేసుకున్నారని తెలిపారు. చారిత్రాత్మకమైన రెండు సంఘటనలకి వేదికైన ఝరి గ్రామంలో వారిని గుర్తు చేసుకుంటూ ఉగాది ఉత్సవాల నిర్వహించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. బారేమోడీ గ్రామంలో వెంకట్రావు వ్యవసాయ పొలంలో ఆరు కోవడం (ఏరువాక) సందర్భంగా ఎద్దులకు పూజలు చేసి నాగలి పట్టుకొని తొలిదుక్కి దున్నారు. వారు తీసుకొచ్చిన జొన్న గట్క నైవేద్యాన్ని భుజించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్ రావ్, నాయకులు విశ్వ ప్రసాద్, గణేష్ నాయక్, సరస్వతి, కుసుం రావు, సుదర్శన్, పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ యూనిట్ ప్రారంభం

నవతెలంగాణ-నస్పూర్

ఆర్కే-8 డిస్పెన్సరీలో ఫిజియోథెరపీ యూనిట్‌ను బుధవారం ఏరియా జనరల్ మేనేజర్ సంజీవరెడ్డి, సేవా అధ్యక్షురాలు రాధా కుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులు వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఈ ఫిజియోథెరపీ యూనిట్‌ను ప్రారంభించడం చాలా సంతోషకరమన్నారు. ఉద్యోగులందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని, మోకాళ్ళ నొప్పులు, కీళ్ల నొప్పులు, నడుం నొప్పి ఉన్నటువంటి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఈ ఫిజియోథెరపీ యూనిట్ కి వచ్చి ఫిజియోథెరపీ చేసుకోవాలని సూచించారు. త్వరగా ఫిజియోథెరపీ యూనిట్‌ను ప్రారంభించినందుకు గాను డాక్టర్ పి.రమేష్ బాబుని, వైద్య సిబ్బందిని జనరల్ మేనేజర్ అభినందించారు. సుమారు రూ.పది లక్షల వ్యయంతో పరికరములను ఈ ఫిజియోథెరపీ యూనిట్‌లో ఉన్నట్టు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఉపాధ్యక్షులు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు అబ్దుల్ ఖాదీర్, ఏరియా ఇంజనీర్ రమేష్ బాబు, డీజీఎం పర్సనల్ అరవింద రావు, శ్రీరాంపూర్ ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ పురుషోత్తమ రెడ్డి, డీజీఎం సివిల్ శివ రావు, డీజీఎం ఏరియా స్టోర్స్ సోమశేఖర్, ఇన్‌ఛార్జి ఏరియా సేఫ్టీ ఆఫీసర్ వెంకటేశ్వర్‌రెడ్డి, పర్చేస్ ఎస్‌ఈ చంద్రశేఖర్, ఐటీ సీనియర్ ప్రోగ్రామర్ శ్రీనివాస్, డాక్టర్ వేదవ్యాస్, డాక్టర్ మురళీధర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ లోకనాథ్‌రెడ్డి, డాక్టర్ స్వప్న, పిట్ కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

అడవి పంది దాడిలో ఒకరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-ఉట్నూర్

అడవి పంది దాడిలో ఒకరికి తీవ్ర గాయలైన సంఘటన మండలంలో జరిగింది. మండలంలోని పాత ఉట్నూర్‌కు చెందిన డోలి మల్లేష్ ఉగాది పండుగ సందర్భంగా బుధవారం వ్యవసాయ పొలాల్లో పూజలు చేసి పనులు చేస్తున్నాడు. ఈ క్రమంలో అడవి పంది అతనిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. గాయపడ్డా అతనిని అటుగా వెళ్లే వ్యవసాయదారులు గమనించి సమాచారం ఇవ్వటంతో వెంటనే స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం ఆదిలాబాద్ రిమ్స్‌కి తరలించారు.

క్రీడాకారులకు బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-తలమడుగు

కప్పర్‌దేవి గ్రామంలో ఇటీవల నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన జట్లకు బుధవారం బహుమతులు ప్రదానం చేశారు. మొదటి బహుమతి ఉమ్‌డం జట్టుకు రూ.30వేలు త్రియంబక్, రెండవ బహుమతి కోసాయి జట్టుకు రూ.25వేలు జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, మూడవ బహుమతి భరంపూర్ జట్టుకు ఎంపీటీసీ హనుమంతు రూ.20వేలు, నాలుగవ బహుమతి సకినాపూర్ జట్టుకు సందీప్ రూ.15వేలు అందించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దివ్య మాధవ్, సర్పంచ్ రఘు, ఎంపీటీసీలు హనుమంతు, వెంకన్న యాదవ్, త్రయంబక్, శ్రీనివాస్, పటేల్, ఉప సర్పంచ్ దేవరావు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఉగాది రోజు మొసలి భయం

నవతెలంగాణ-లక్ష్మణచాంద

ఉగాది పర్వదినాన పలువురికి మొసలి భయం పట్టుకుంది. మండలంలోని మునిపెల్లి గ్రామంలో గల గోదావరినది పుష్కర ఘాట్‌ను ఆనుకొని ఉన్న లింగాల మడుగులో మొసలి కలకలం రేపింది. ఉగాది సందర్భంగా గోదావరి స్నానం చేయాడానికి వచ్చిన వారికి మొసలి బండరాయి మీద నుండి నీటిలోకి దూకిన దృశ్యం కంటపడింది. దీంతో నీటిలో ఉన్నవారంత భయంతో గోదావరి గట్టుకు వచ్చారు. అటవీ శాఖ అధికారులు స్పందించి మొసలిని పట్టుకోవాలని మండలవాసులు కోరుతున్నారు. లేదంటే ప్రాణాపాయం ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. ప్రతి పండగకు లక్ష్మణచాంద, చామన్‌పెల్లి, మల్లాపూర్, మాచాపూర్, మునిపెల్లి గ్రామల ప్రజలు ఈ మడుగులోనే స్నానం చేస్తారని, ప్రమాదం జరగక ముందే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

డ్రీమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు పంపిణీ

నవతెలంగాణ-తలమడుగు

డ్రీమ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా శిక్షణ పొందిన మహిళలకు బుధవారం రుయ్యాడి గ్రామంలో ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డ్రీమ్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ చిలుకూరి సమతారెడ్డి మాట్లాడుతూ కుట్టు మిషన్ ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసి గోక గణేష్‌రెడ్డి, సర్పంచ్ పోతారెడ్డి, డ్రీమ్ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కృష్ణారెడ్డి, కోఆర్డినేటర్ కుమ్ర జంగుబాబు, నిట్యాడి అశోక్, వెంకన్న యాదవ్, గంగారెడ్డి, ఉడుగు రాకేష్, బాలాజీ, కె.వెంకటేష్ గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-కాగజ్‌నగర్

మండలంలోని ఈజ్‌గాం చౌరస్తాలో వాసవి ట్రేడర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలంలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కాసం శ్రీనివాస్, సర్పంచ్ బొట్లకుంట మల్లేష్, ఎంపీటీసీ అరికిల్ల కుమార్, వ్యాపారులు పుల్లూరి శ్రీనివాస్, కొల్లేటి శివప్రసాద్ పాల్గొన్నారు.

అత్యవసర సమయంలో యువకుడి రక్తదానం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ రూరల్ మండలం మామిడిగూడకు చెందిన ఆదివాసీ మహిళ జంగుబాయి రిమ్స్‌లో చికిత్స పొందుతోంది. రక్తహీనతతో బాధపడుతున్న ఆమెకు బి-పాజిటివ్ రక్తం అవసరమని వైద్యులు సూచించారు. విషయం తెలుసుకున్న ఆదిలాబాద్ పట్టణానికి చెందిన ఓరుగంటి అఖిల్ రిమ్స్ రక్త నిధి కేంద్రంలో రక్తదానం చేసి మానవత్వం చాటుకున్నాడు. అత్యవసర సమయంలో రక్తదానం చేసిన యువకుడికి మహిళా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు

శ్రీరామనవమి శోభాయాత్ర పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది సైతం రామనవమి సందర్భంగా భారీ ఎత్తున ర్యాలీ చేపడుతున్నట్లు శ్రీరామనవమి ఉత్సవ సమితి సభ్యుడు రాళ్ల బండి మహేందర్ తెలిపారు. బుధవారం పట్టణంలోని గోపాలకృష్ణ మఠంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మఠాధిపతి యోగానంద సర్వసతితో కలిసి శ్రీరామనవమి శోభాయాత్ర పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ నెల 30న సాయంత్రం 4గంటలకు పట్టణంలోని గోపాలకృష్ణ మఠం నుండి శోభాయాత్ర ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈ శోభాయాత్రకు హిందువులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామనవమి ఉత్సవ సమితి సభ్యులు గంద్రత్ మహేందర్, సురేందర్, నిఖిల్, రాకేష్, అర్జున్ పాల్గొన్నారు.

ఆలయానికి మైక్‌సెట్ విరాళం

నవతెలంగాణ-కౌటాల

మండల కేంద్రంలోని సాయిబాబ ఆలయానికి శిర్షా గ్రామానికి చెందిన దాన్ల మల్లేష్, నిర్మల్ పట్టణానికి చెందిన కనకాల శంకర్ మైక్ సెట్ విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మల్లొజ్జుల చంద్రశేఖర్ శర్మ విరాళం అందజేసిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

పెట్రోల్‌పంపు ప్రారంభం

నవతెలంగాణ-కౌటాల

మండల కేంద్రంలో రెబ్బిమ సర్కార్ పెట్రోల్ పంపును జెడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో పెట్రోల్‌పంపు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. డీజీల్, పెట్రోల్ అందుబాటులో లేకుంటే సిర్పూర్, కాగజ్‌నగర్‌కు వెళ్లాల్సి వచ్చేదని, అలాంటిది అందుబాటులో ఉండడం వాహనదారులకు లాభదాయకమన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కుమురం మాంతయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఆదె వసంత్‌రావు, నాయకులు విలాస్‌గౌడ్, ప్రకాష్‌గౌడ్, నహీంహైమద్, డోంగ్రె మధూకర్ పాల్గొన్నారు.

విగ్రహా ప్రతిష్ఠాపన

నవతెలంగాణ-నార్నూర్

మండలంలోని గంగాపూర్ గ్రామంలో బుధవారం లంబాడాల బంజారాల ఆరాధ్య దైవం సంత్ తపస్వి రామ్ రావు మహరాజ్ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ హాజరయ్యారు. ముందుగా దీక్ష గురు ప్రేమ్ సింగ్ మహరాజ్ ఆధ్వర్యంలో విగ్రహా ప్రతిష్ఠాపన మహ భోగ్ భండార్ నిర్వహించారు. కార్యక్రమంలో టీజీఓ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు అజ్మీరా శ్యాంనాయక్, పీఏసీఎస్ ఇన్‌ఛార్జి చైర్మన్ ఆడే సురేష్, సర్పంచులు రుపదేవ్, గజానంద్ నాయక్, మాజీ ఎంపీటీసీ రాథోడ్ రమేష్, లంబాడి జేఏసీ జిల్లా సలహాదారులు రాథోడ్ నారాయణ్ పాల్గొన్నారు.